క్లుప్తంగా

పౌరాణిక కళాకారుడు బాబూరావుకు సన్మానం



తెనాలిఅర్బన్: నందమూరి తారక రామారావు శత జయంత్యుత్సవాల్లో భాగంగా పెమ్మసాని థియేటర్‌లో గురువారం డాక్టర్ ఆనంద్ చిత్రాన్ని ఉచితంగా ప్రదర్శించారు. శుక్రవారం మేలుకొలుపు చిత్రాన్ని ప్రదర్శించనున్నట్లు నిర్వాహకులు తెలిపారు. అనంతరం పౌరాణిక నాటక కళాకారుడు కంచర్ల బాబూరావును సన్మానించారు. కార్యక్రమంలో కంచర్ల ఏడుకొండలు, కనక రాంబాబు, కంచర్ల నాగభూషణం, కంచర్ల చంద్రశేఖర్, కంచర్ల విజయభాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

చలివేంద్రంలో మజ్జిగ పంపిణీ



తెనాలిఅర్బన్: ఏపీ నవచైతన్య బీసీ సంక్షేమ సేవా సంఘం ఆధ్వర్యంలో రైల్వేస్టేషన్ వంతెన వద్ద ఏర్పాటు చేసిన చలివేంద్రంలో గురువారం మజ్జిగను పంపిణీ చేశారు. కార్యక్రమంలో ప్రముఖ సీనియర్ న్యాయవాది ఎస్.బి.శివ, సేవా సంఘం అధ్యక్షుడు మేడిబోయిన గంగాయాదవ్, నాయకులు కందుల సాంబశివరావు, యలమంద, మేకల శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

క్షయ రోగులకు పౌష్టికాహారం పంపిణీ

తెనాలిఅర్బన్: స్టేట్‌బ్యాంక్ ఆఫ్ ఇండియా సహకారంతో జిల్లా వైద్యశాలలోని టీబీ యూనిట్‌లో గురువారం ఏర్పాటు చేసిన రెండో విడత పౌష్టికాహార పంపిణీని ఎస్‌బీఐ చెంచుపేట బ్రాంచ్ డెప్యూటీ మేనేజర్ శ్రీనివాస్, టీబీ యూనిట్ వైద్యాధికారి డాక్టర్ జీవనలత ప్రారంభించారు. శ్రీనివాస్ మాట్లాడుతూ ఎస్‌బీఐ అమరావతి సర్కిల్ ఆరునెలల పాటు క్షయ రోగులకు పౌష్టికాహారాన్ని పంపిణీ చేయనున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో సూపర్‌వైజర్ రవికుమార్, సిబ్బంది లక్ష్మి, పావని, భార్గవి, దిలీప్ పాల్గొన్నారు.

ఖరీఫ్ వార్షిక కార్యాచరణపై ప్రదర్శన



నందివెలుగు(తెనాలి): ఖరీఫ్ వార్షిక కార్యాచరణ ప్రణాళికలో ప్రతి రైతూ భాగస్వామి కావాలంటూ ప్రకృతి వ్యవసాయ సిబ్బంది కోరారు. గురువారం వారు రూరల్ మండలం నందివెలుగులో ప్రత్యేక ప్రదర్శన నిర్వహించారు. రైతు సాధికార సంస్థ ప్రకృతి విభాగానికి సంబంధించి ఖరీఫ్ కార్యాచరణ ప్రణాళికను విడుదల చేశారు. ప్రజల భాగస్వామ్యంతోనే ప్రకృతి వ్యవసాయాన్ని అమలు చేయాలన్న జిల్లా ప్రాజెక్టు మేనేజరు రాజకుమారి, అదనపు డీపీఎం జానకమ్మ, జేడీఏల సూచనపై సిబ్బంది ఈ ప్రదర్శన నిర్వహించారు. ప్రకృతి వ్యవసాయం ప్రయోజనాలపై నినాదాలు చేశారు. రైతులను కలిసి వివరించారు. ప్రకృతి వ్యవసాయం నందివెలుగు యూనిట్ ఇన్‌ఛార్జి జ్యోత్స్న, ఐసీఆర్‌పీలు ప్రదర్శనలో పాల్గొన్నారు.

పోలీసుల సంరక్షణలో బాలుడు



తెనాలిరూరల్: దారి తప్పి వచ్చిన గుర్తు తెలియని బాలుడిని ప్రజలు గుర్తించి పోలీసులకు అప్పగించారు. తెనాలి వైకుంఠపురం సమీపంలో సుమారు 10 ఏళ్ల బాలుడిని స్థానికులు బుధవారం రాత్రి గుర్తించారు. బాలుడు వివరాలు సరిగా చెప్పకపోతుండడంతో గురువారం ఉదయం వన్‌టౌన్ పోలీసులకు అప్పగించారు. పోలీసులు బాలుడిని గుంటూరులోని బాలల సంరక్షణ అధికారులకు అప్పగించారు. బాలుడి ఆచూకీ తెలిసిన వారు వన్‌టౌన్ పోలీస్‌స్టేషన్‌లో సమాచారమందించాలని పోలీసులు కోరారు.

వృద్ధురాలికి తీవ్ర గాయాలు

తాడేపల్లిరూరల్: తాడేపల్లి రూరల్ పరిధిలోని పెనుమాకలో జరిగిన రోడ్డు ప్రమాదంలో ఓ వృద్ధురాలికి తీవ్ర గాయాలు కావడంతో తాడేపల్లి ఎస్ఐ రమేష్ గురువారం కేసు నమోదు చేశారు. ఎస్ఐ రమేష్ తెలిపిన వివరాల ప్రకారం పెనుమాకకు చెందిన కుక్కమళ్ల లేయమ్మ పెనుమాక- కృష్ణాయపాలెం రోడ్డులో గేదెల ఫారమ్ నుంచి పాలు తీసుకుని ఇంటికి వెళుతుండగా కృష్ణాయపాలెం నుంచి వస్తున్న ద్విచక్రవాహనం ఢీకొట్టడంతో ఆమె తలకు బలమైన గాయం కావడంతో అపస్మారక స్థితికి వెళ్లిందని, బంధువులు ఇచ్చిన సమాచారం మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తుచేస్తున్నట్లు ఎస్ఐ రమేష్ తెలిపారు.

ప్రజల చెంతకే పాలన సీఎం జగన్ ఘనతే

- ఎమ్మెల్యే అన్నాబత్తుని శివకుమార్
- 9వ వార్డులో ముగిసిన గడప గడపకు మన ప్రభుత్వం



మహిళలతో మాట్లాడుతున్న ఎమ్మెల్యే శివకుమార్

తెనాలిఅర్బన్: పాలనను ప్రజలకు చేరువ చేసిన ఘనత ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికి దక్కుతోందని ఎమ్మెల్యే అన్నాబత్తుని శివకుమార్ పేర్కొన్నారు. గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని 9వ వార్డు నాజర్‌పేట నుంచి గురువారం సాయంత్రం ఆయన ప్రారంభించారు. వైఎస్సార్ సీపీ 9వ వార్డు కౌన్సిలర్ వీరిశెట్టి వెంకట శివనాగమల్లేశ్వరి, పార్టీ నాయకులు వీరిశెట్టి భాస్కర్ సంయుక్త ఆధ్వర్యంలో వార్డు నాయకులు పెద్ద సంఖ్యలో ఎమ్మెల్యేకు ఘన స్వాగతం పలికారు. అనంతరం ఎమ్మెల్యే వార్డులోని ప్రతి ఇంటికీ వెళ్లి ప్రభుత్వం అందించిన సంక్షేమాన్ని తెలియజేసి, వారి సమస్యలు అడిగి తెలుసుకున్నారు. ఎమ్మెల్యే శివకుమార్ మాట్లాడుతూ సంక్షేమ పథకాల కోసం గతంలో ప్రభుత్వ కార్యాలయాల చుట్టూ ప్రజలు తిరగాల్సి వచ్చేదని చెప్పారు. తమ ప్రభుత్వం వచ్చిన తరువాత వార్డు వలంటీర్ వ్యవస్థ ద్వారా స్థానికంగా సచివాలయాలను ఏర్పాటు చేసి ముంగిళ్లలోకే సంక్షేమ ఫలాలను అందిస్తున్నట్లు పేర్కొన్నారు. ఇచ్చిన హామీల్లో 99 శాతం అమలు చేసినట్లు వివరించారు.

9వార్డులో రూ.36 కోట్ల మేర ప్రయోజనం

తెనాలి 9వ వార్డులో ఇప్పటి వరకు రూ.36 కోట్ల మేర సంక్షేమాన్ని ప్రజలకు అందించినట్లు ఎమ్మెల్యే శివకుమార్ పేర్కొన్నారు. వార్డులో 1,300 గడపలు ఉండగా సుమారు 500 ఇళ్లకు పింఛన్ అందిస్తున్నట్లు చెప్పారు. ప్రజలు తెలియజేసిన సమస్యలను గడప గడపకు మన ప్రభుత్వం ద్వారా సచివాలయానికి వచ్చే రూ.20 లక్షలతో పరిష్కరించనున్నట్లు హామీ ఇచ్చారు. కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ మాలేపాటి హరిప్రసాద్, కౌన్సిలర్లు యాతాటి అనిల్, ఆవుల కోటయ్య, తోట రఘురామ్, కొమరబత్తిని జయపాల్, షేక్ ఇస్మాయేల్, 9వ వార్డు వైఎస్సార్ సీపీ నాయకులు ఎం.చిరంజీవి, టి.భరత్ కుమార్, పి.శివరామకృష్ణ ప్రసాద్, వి.చైతన్య, పి.ఆదినారాయణ, ఎం.నాగరాజు, అడపాల నాగేశ్వరరావు, హేమంత్, వల్లభనేని పూర్ణ, వైఎస్సార్ సీపీ నాయకులు కఠారి హరీష్, తాడిబోయిన రమేష్, తిరుమలశెట్టి శ్రీనివాసరావు, కుర్రా శ్రీను, చుండూరు వెంకటేశ్వరరావు, చుక్కా ఆనంద్, మామిడిబత్తుల సుబ్రమణ్యం, హరిదాసు గౌరిశంకర్, చింకా సురేష్ యాదవ్, పెసర్లంక రమణ, కొమ్ము రాయల్, అక్కిదాసు కిరణ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

హ్యాండ్‌బాల్ క్రీడాకారుడు మధుబాబుకు సాయం



నగదును అందజేస్తున్న ఐఆర్‌ఎస్ అధికారి దోనేపూడి మధుబాబు



మధుబాబుకు రూ.30 వేల నగదును అందిస్తున్న ఆర్యవైశ్య నేతలు

తెనాలి: హ్యాండ్‌బాల్ జాతీయ జట్టు గోల్‌కీపర్‌గా దక్షిణాది రాష్ట్రాల నుంచి ఎంపికైన ఏకైక తెనాలి క్రీడాకారుడు జెర్రిపోతుల మధుబాబును ఐఆర్ఎస్ అధికారి, సెంట్రల్ జీఎస్టీ కమిషనర్ దోనేపూడి మధుబాబు అభినందించారు. రూ.15 వేల ఆర్థికసాయం అందజేశారు. పేద దళిత బిడ్డ మధుబాబు జాతీయ జట్టులో స్థానం సంపాదించి ఈనెల 25–30 తేదీల్లో బల్గేరియాలో జరగనున్న మెన్స్ ఇంటర్నేషనల్ ఛాంపియన్‌షిప్ పోటీల్లో పాల్గొనేందుకు వెళ్తున్న విషయం తెలిసిందే. ప్రయాణ ఖర్చుల నిమిత్తం ఐఆర్ఎస్ అధికారి రూ.15 వేలను అందజేసి, ఆశీర్వదించారు. మధుబాబుకు శిక్షణనిచ్చిన కోచ్ కె.నాగరాజును అభినందించారు. స్థానిక గౌతమ్ హోటల్‌లో జరిగిన కార్యక్రమంలో అంబేడ్కర్ చారిటబుల్ ట్రస్ట్ వ్యవస్థాపక చైర్మన్ ఆళ్లమూడి ప్రభాకరరావు, మేకల రవి, మేకల సురేష్, పినపాటి రవీంద్ర, పినపాటి నిరంజన్, సాపాటి కిరణ్, ఈపూరి ప్రేమ్‌కుమార్, గద్దల ఆల్విన్ పాల్గొన్నారు.

ఆర్యవైశ్య సంఘ నేతల సాయం

తెనాలి: జెర్రిపోతుల మధుబాబుకు పట్టణ ఆర్యవైశ్య సంఘం, అనుబంధ సంఘాలు రూ.30 వేల ఆర్థికసాయాన్ని అందజేశాయి. కార్యక్రమంలో ఆర్యవైశ్య సంఘ అధ్యక్షుడు భాస్కరుని శ్రీనివాసరావు, ఆతుకూరి పూర్ణచంద్రరావు, చుండూరు సాయి, మద్దాళి శేషాచలం, కొత్త రామారావు, మద్ది రామకోటేశ్వరరావు, మాలేపాటి హరిప్రసాద్, కొమ్మూరి నాగేశ్వరరావు పాల్గొన్నారు.

పేదలకు చీరలు పంపిణీ



తెనాలిఅర్బన్: రంజాన్ పండగ సందర్భంగా వైఎస్సార్ సీపీ నాయకులు షేక్ గఫూర్ ఆధ్వర్యంలో మార్కెట్ ఏరియాలోని జెండా చెట్టు వద్ద గురువారం రాత్రి ఎమ్మెల్యే అన్నాబత్తుని శివకుమార్ చేతుల మీదుగా పేద మహిళలకు చీరలు పంపిణీ చేశారు. ఆయన మాట్లాడుతూ ఏటా గఫూర్ ఆధ్వర్యంలో సేవ కార్యక్రమాలు నిర్వహించడం అభినందనీయమన్నారు. కార్యక్రమంలో వైఎస్సార్ సీపీ నాయకులు అక్కిదాసు కిరణ్‌కుమార్, కఠారి హరీష్, రాష్ట్ర భట్రాజు కార్పొరేషన్ డైరెక్టర్ రాళ్ళబండి సుష్మ, క్రాంతి, రాము, జి.వెంకటేశ్వర్లు, షేక్ జాకీర్, బైనా శ్రీనివాసరావు, విమల్, నాగూర్‌బాబు, పెదలంక వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

నేడు శ్రీసాయిబాబా మందిరం వార్షికోత్సవం

తెనాలిటౌన్: రామలింగేశ్వరపేటలోని సాయిబాబా మందిరం వార్షికోత్సవం గురువారం నిర్వహిస్తున్నట్లు మందిరం సేవా సమితి ప్రెసిడెంట్ ఎస్.బాలదుర్గాప్రసాద్ తెలిపారు. మందిరంలో బాబా విగ్రహం ఏర్పాటు చేసి 73 ఏళ్లు అయ్యిందని పేర్కొన్నారు. ఉదయం 5.30 గంటల నుంచి రాత్రి వరకు అనేక కార్యక్రమాలు జరుగుతాయని, భక్తులు సాయి మందిరాన్ని దర్శించాలని నిర్వాహకులు కోరారు.

ముక్తి ట్రైబల్ స్కూలులో సేవా కార్యక్రమం



పంపిణీ చేస్తున్న డాక్టర్ పావని ప్రియాంక

తెనాలి: ఇండియన్ రెడ్‌క్రాస్ సొసైటీ, తెనాలి హ్యాపీ హాస్పిటల్ సంయుక్త ఆధ్వర్యంలో గురువారం రూరల్ మండలం అంగలకుదురులో సేవా కార్యక్రమం నిర్వహించారు. గ్రామంలోని ముక్తి ట్రైబల్ వెల్ఫేర్ స్కూలులో విద్యార్థులకు వేసవి దృష్ట్యా వారికి అవసరమైన బాత్ సబ్బులు, పౌడరు, ఫేస్ మాస్క్, శానిటైజర్లను పంపిణీ చేశారు. ముఖ్యఅతిథిగా గుంటూరు జిల్లా రెడ్‌క్రాస్ వైస్ చైర్మన్ పి.రామచంద్రరాజు హాజరయ్యారు. హ్యాపీ హాస్పిటల్స్ అధినేత డాక్టర్ పావని ప్రియాంక, రెడ్‌క్రాస్ జిల్లా కోశాధికారి ఎ.రవిశ్రీనివాస్, తెనాలి రెడ్‌క్రాస్ చైర్మన్ ముమ్మనేని భానుమతి, కోశాధికారి నాళం శ్రీమన్నారాయణ, ముక్తి ట్రైబల్ స్కూల్ ఫాదర్ జైపాల్, రెడ్‌క్రాస్ ఫీల్డ్ ఆఫీసర్ షేక్ జానీరసూల్ పాల్గొన్నారు.

జన సంక్షేమాభిలాషి జగన్

- జగనన్నే మా భవిష్యత్ కార్యక్రమ తెనాలి నియోజకవర్గ పరిశీలకులు సొంటిరెడ్డి నర్సిరెడ్డి
- తూములూరులో ఉత్సాహంగా మా నమ్మకం నువ్వే జగన్ కార్యక్రమం



తూములూరులో లబ్ధిదారుల అభిప్రాయం తెలుసుకుని వారికి జగనన్నే మా భవిష్యత్ కరపత్రాలను అందిస్తున్న, సొంటిరెడ్డి నర్సిరెడి

తూములూరు(కొల్లిపర)/తెనాలి టౌన్/తెనాలి అర్బన్: ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి సంక్షేమ పాలన అద్భుతమని, జన క్షేమాభిలాషి జగన్ అని జిల్లా పరిషత్ వైస్ చైర్మన్, జగనన్నే మా భవిష్యత్ కార్యక్రమ తెనాలి నియోజకవర్గ పరిశీలకులు సొంటిరెడ్డి నర్సిరెడ్డి అన్నారు. గురువారం రాత్రి మండలంలోని తూములూరులో సచివాలయాల కన్వీనర్లు, గృహసారథులు, మండల జేసీఎస్ కన్వీనర్ అవుతు శేఖరరెడ్డితో కలసి సొంటిరెడ్డి నర్సిరెడ్డి జగనన్నే మా భవిష్యత్ కార్యక్రమం నిర్వహించారు. ఇంటింటికీ వెళ్లి గత చంద్రబాబు పాలనకు, ప్రస్తుత వైఎస్సార్ సీపీ సంక్షేమ పాలనకు ఉన్న తేడాను సోదాహరణంగా వివరించారు. ప్రజల అభిప్రాయాలను తెలుసుకున్నారు. సమస్యలపై ఆరా తీశారు. అనంతరం ప్రజల అనుమతితో వారి గృహాలకు జగనన్న స్టిక్కర్లను అతికించారు. అనంతరం సొంటిరెడ్డి నర్సిరెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు గ్రామ సచివాలయాలు, వలంటీర్ వ్యవస్థ ద్వారా అర్హులైన ప్రతి లబ్ధిదారుడి గడప వద్దకు నేరుగా చేరుతున్నాయని, లబ్ధిదారులు జగనన్న పాలనకు సంపూర్ణ మద్దతు తెలుపుతున్నారని ఆనందం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు గాదె బ్రహ్మారెడ్డి, గాదె నాగిరెడ్డి, ఈశ్వర్‌రెడ్డి, బాలమ్ శ్రీనివాసరెడ్డి, సొసైటీ అధ్యక్షులు ఈమని హరికోటిరెడ్డి, తెనాలి వ్యవసాయ మార్కెట్‌యార్డు చైర్‌పర్సన్ అవుతు సీత, అవుతు నగేష్‌రెడ్డి, సచివాలయం కన్వీనర్లు ఉయ్యూరు ఉమామహేశ్వరరెడి, ఈదా హర్షవర్ధన్‌రెడ్డి, ఏమినేని నాంచారమ్మ, గృహసారథులు రెడ్డి ఉమాదేవి, బొమ్ము నారాయణ రెడ్డి, వలంటీర్లు చిరసాని సాయికృష్ణారెడ్డి, హేమలత తదితరులు పాల్గొన్నారు.

- కొలకలూరు గ్రామంలోని సచివాలయం–2 పరిధిలో గృహసారథులు రావూరి రవిబాబు ఆధ్వర్యంలో గురువారం జగనన్నే మా భవిష్యత్ కార్యక్రమం నిర్వహించారు. ఇంటింటికీ వెళ్ళి స్టిక్కర్లు అంటించి, కరపత్రాలను అందజేశారు. వలంటీర్లు పూర్ణ, హెప్సిబా, కార్యకర్తలు పాల్గొన్నారు. కొెవరం, నందివెలుగు గ్రామాల్లోనూ నాయకులు ఇంటింటికీ వెళ్ళి స్టిక్కర్లు అంటించారు. మాజీ సర్పంచ్ గంపల శివనాగేశ్వరరావు, షేక్ ఆదం షఫీ, ఎంపీటీసీ మైలా భాను ప్రసాద్, నందివెలుగు సర్పంచ్ ధూళిపాళ్ళ పవన్‌కుమార్, వేముల మహేష్ తదితరులు పాల్గొన్నారు.
- తెనాలి పట్టణంలో జగనన్నే మా భవిష్యత్ కార్యక్రమం ఉత్సాహంగా సాగింది. 17వ వార్డులో జగనన్నే మా భవిష్యత్ కార్యక్రమ తెనాలి పట్టణ కన్వీనర్ మన్నవ ప్రభాకర్, సచివాలయ కన్వీనర్‌లు కోలా వాసు, బిట్రా అంజలి, గృహసారథి కొప్పుల నాగలక్ష్మి ఇంటింటికీ వెళ్లి పథకాల గురించి వివరించారు. మా నమ్మకం నువ్వే జగన్ స్టిక్కర్‌లను అంటించారు.

ఇఫ్తార్ విందు

- పాల్గొన్న ఎమ్మెల్యే ఆర్కే
- మస్జీద్ పునఃనిర్మాణానికి రూ.లక్ష విరాళం



ఇఫ్తార్ విందులో పాల్గొన్న ఎమ్మెల్యే ఆర్కే

మంగళగిరి: నగర పరిధిలోని నవులూరు హుస్సేన్ మస్జీద్‌లో గురువారం సాయంత్రం జరిగిన ఇఫ్తార్ విందులో ఎమ్మెల్యే ఆళ్ల రామకృష్ణారెడ్డి (ఆర్కే) ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. మైనార్టీలకు పండ్లు ఇచ్చి ఉపవాస దీక్షను విరమింపజేశారు. ముస్లింలతో కలసి నమాజ్‌లో పాల్గొన్నారు. ఎమ్మెల్యే ఆర్కే మస్జీద్ పునఃనిర్మాణానికి రూ.లక్ష విరాళాన్ని అందజేశారు. అనంతరం జరిగిన కార్యక్రమంలో ఎమ్మెల్యే ఆర్కే మాట్లాడుతూ రంజాన్ మాసం అత్యంత పవిత్రమైందని, రంజాన్ పర్వదినం సందర్భంగా శుభాకాంక్షలు తెలిపారు. ముస్లింలు ఆయురారోగ్యాలతో, సుఖ సంతోషాలతో ఉండాలని అల్లాహ్‌ను ప్రార్థించినట్లు తెలిపారు. కార్యక్రమంలో జిల్లా చేనేత విభాగం అధ్యక్షుడు మునగాల మల్లేశ్వరరావు, మైనార్టీ నాయకులు ఎండీ ఇక్బాల్ అహ్మద్, ఎండీ ఫిరోజ్, ఎస్కే హస్సన్ తదితరులు పాల్గొన్నారు.

ఇసుక లారీ సీజ్

తెనాలి రూరల్: అక్రమంగా ఇసుక తరలిస్తున్న లారీని గుర్తించిన అధికారులు సీజ్ చేశారు. పట్టణ సుల్తానాబాద్ వద్ద ఇసుక లారీని స్పెషల్ ఎన్‌ఫోర్స్‌మెంట్ బ్యూరో తెనాలి ఇన్‌స్పెక్టర్ ఏవీ చలం, ఆయన సిబ్బంది గురువారం గుర్తించారు. ఎటువంటి బిల్లులూ లేకపోవడంతో వాహన యజమానిపై కేసు నమోదు చేసి త్రీ టౌన్ పోలీసులకు లారీని అప్పగించారు.

రీ సర్వేపై సమీక్ష

తెనాలిరూరల్: మండలంలో జరుగుతున్న రీ సర్వేపై తహసీల్దార్ కె.రవిబాబు గురువారం సాయంత్రం సమీక్ష నిర్వహించారు. తన కార్యాలయంలో ఆయన వీఆర్‌వోలు, గ్రామ సచివాలయాల సిబ్బందితో సమావేశమై రీ సర్వే జరుగుతున్న తీరును సమీక్షించారు. గ్రామాలకు సంబంధించి భూముల రీ సర్వే ఓఆర్ఐ మ్యాపులు వచ్చిన నేపథ్యంలో రీ సర్వేను ప్రారంభించారు. ఇప్పటికే కొన్ని గ్రామాల్లో రైతుల నుంచి సంబంధిత డాక్యుమెంట్ల స్వీకరణ పూర్తయిందని, మిగిలిన గ్రామాల్లోనూ తప్పనిసరిగా పత్రాలను స్వీకరించాలని సూచించారు.

కార్మికులు పథకాలను వినియోగించుకోవాలి

అవగాహన సదస్సులో సహాయ కార్మిక కమిషనర్ శివప్రసాద్



ప్రభుత్వ పథకాలను వివరిస్తున్న కార్మికశాఖ అధికారులు

తెనాలి: అసంఘటిత కార్మికుల కోసం పలు ప్రభుత్వ పథకాలు అందుబాటులో ఉన్నాయని, వాటిని సద్వినియోగం చేసుకోవాలని తెనాలి సహాయ కార్మిక కమిషనర్ డీవీ శివప్రసాద్ కోరారు. దళిత బహుజన రిసోర్స్ సెంటర్, వర్కింగ్ పీపుల్స్ కోయాలిషన్, ఇండియా లేబర్ లైన్ సంయుక్త ఆధ్వర్యంలో గురువారం పట్టణంలోని సీడీపీవో కార్యాలయం దగ్గర భవన నిర్మాణ కార్మికులకు అవగాహన సదస్సు నిర్వహించారు. సహాయ లేబర్ కమిషనర్ శివప్రసాద్ మాట్లాడుతూ అసంఘటిత కార్మిక వ్యవస్థ గురించి అందరికీ వివరించారు. నిరుద్యోగులుగా ఉన్న ప్రతిఒక్కరినీ అసంఘటిత కార్మికులుగా పరిగణిస్తారని తెలిపారు. కార్మికశాఖ ద్వారా వీరికి అనేక ప్రభుత్వ పథకాలు ఉన్నాయని చెబుతూ వీటిలో ప్రసూతి ప్రయోజనాలు, ప్రమాద బీమా ముఖ్యమైనవిగా చెప్పారు. భవన నిర్మాణ కార్మికులకు సంబంధించిన సంక్షేమ నిధిలో నుంచి వీటికి క్లెయిమ్ చేస్తామని వివరించారు. కార్మిక శాఖ సహాయ జిల్లా అధికారి వినయ్‌కుమార్ మాట్లాడుతూ అసంఘటిత కార్మికులను గుర్తించి, వారిని సమీకరించి అవగాహన సదస్సులను నిర్వహిస్తున్న దళిత బహుజన రిసోర్స్ సెంటర్‌ను అభినందించారు. ప్రతి ఒక్కరికీ అభివృద్ధి ఫలాలు అందేలా చేస్తున్న కృషి ముదావహమని చెప్పారు. సహాయ కార్మిక అధికారి–2 బీఎం సుభాని ఈ–శ్రమ్, లేబర్ కార్డు ఆవశ్యకతను కార్మికులకు వివరించారు. ఇండియా లేబర్‌లైన్ కో–ఆర్డినేటర్ మాధవరావు ఆపద/అవసరాల్లో ఉన్న కార్మికుల కోసం హెల్ప్‌లైన్ ఉందని వివరించారు. గుంటూరు లేబర్‌లైన్ ప్రతినిధి మిక్కిలి సురేష్, విజయవాడ ప్రతినిధి ఈశ్వర్‌లు తమ ప్రసంగాల్లో ప్రభుత్వ పథకాలను అసంఘటిత కార్మికులు వినియోగించుకోవాలని సూచించారు.

కాలేజీ విద్యార్థినులకు ఉచిత వైద్యశిబిరం



అవగాహన కల్పిస్తున్న డాక్టర్ శారద

తెనాలి: పట్టణానికి చెందిన స్వచ్ఛంద సంస్థ డీ3 శారద సర్వీస్ సొసైటీ, ఏఎస్ఎన్ డిగ్రీ కాలేజి సంయుక్త ఆధ్వర్యంలో గురువారం కాలేజీలో ఉచిత వైద్యశిబిరం నిర్వహించారు. వెల్‌నెస్ అండ్ ఫిట్‌నెస్‌పైనా అవగాహన కల్పించారు. సొసైటీ వ్యవస్థాపకులు డాక్టర్ శారద నేతృత్వంలో రెండురోజుల పాటు జరిగే ఈ శిబిరంలో తొలిరోజున కాలేజి విద్యార్థినులకు బాడీ మాస్ ఇండెక్స్ (బీఎంఐ), బీపీ, షుగర్ , ఈసీజీ పరీక్షలు చేశారు. రొమ్ము క్యాన్సర్ గుర్తింపు పరీక్షలు చేశారు. విద్యార్థినుల తల్లులను ఆహ్వానించి, వారికి శుక్రవారం పాప్‌స్మియర్ పరీక్షలు చేయనున్నట్టు వెల్లడించారు. వర్క్‌షాపులో విద్యార్థినులకు ఆరోగ్యంపై అవగాహన కల్పించారు. విద్యార్థినుల చేత నాలెడ్జ్ స్టడీ ఫామ్స్‌ను పూరింపజేశారు. కాలేజి ప్రిన్సిపాల్ డాక్టర్ కొలసాని రామ్‌చంద్ మాట్లాడుతూ డీ3 శారద సొసైటీ తమ కాలేజిలో ఆరోగ్య అవగాహన, వైద్యశిబిరం నిర్వహణకు ముందుకు రావటం సంతోషంగా ఉందన్నారు. డాక్టర్ శారద మాట్లాడుతూ ముందు జాగ్రత్తలతో ఆరోగ్యంగా ఉండవచ్చని వివరించారు.

డాక్టర్ మోహన్‌దాస్‌కు నివాళి



డాక్టర్ వెంకటరమణకు బంగారు పతకాన్ని ప్రదానం చేస్తున్న వైద్యులు

తెనాలిరూరల్: ఇండియన్ మెడికల్ అసోసియేషన్(ఐఎంఏ) తెనాలి శాఖ ఆధ్వర్యంలో ప్రముఖ వైద్యులు డాక్టర్ కొడాలి మోహన్‌దాస్ వర్ధంతిని నిర్వహించారు. బోసురోడ్డులోని ఐఎంఏ తెనాలి శాఖ కార్యాలయంలో గురువారం రాత్రి జరిగిన కార్యక్రమంలో పలువురు వైద్యులు పాల్గొని డాక్టర్ మోహన్‌దాస్ సేవలను స్మరించుకున్నారు. ఈ సందర్భంగా జరిగిన సభలో విజయవాడకు చెందిన డాక్టర్ కేపీకేఎస్ వెంకటరమణ 'నియోనేటల్ ఎమర్జెన్సీస్ అండ్ దెయిర్ మేనేజ్‌మెంట్' అన్న అంశంపై డాక్టర్ కొడాలి మోహన్‌దాస్ స్మారకోపన్యాసం చేశారు. డాక్టర్ వెంకటరమణకు ఐఎంఏ సభ్యులు డాక్టర్ మోహన్‌దాస్ గోల్డ్ మెడల్‌ను ప్రదానం చేశారు. డాక్టర్ విజయలక్ష్మి, డాక్టర్ కె.అనిల్‌కుమార్, డాక్టర్ పావనిప్రియాంక, డాక్టర్ కొత్తమాసు శ్యామ్‌ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

మోదీ ప్రభుత్వాన్ని సాగనంపుదాం

సీపీఎం, సీపీఐల ప్రచారయాత్ర



ప్రచార ప్రదర్శనలో సీపీఎం, సీపీఐ నేతలు

తెనాలి: ప్రజలపై పెను భారాలు మోపుతున్న నరేంద్రమోదీ ప్రభుత్వాన్ని గద్దె దించాలని సీపీఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యుడు ఎస్.భావనారాయణ కోరారు. మోదీ ప్రభుత్వాన్ని సాగనంపాలని కోరుతూ జరుగుతున్న సీపీఎం, సీపీఐ ప్రచార యాత్రలో భాగంగా గురువారం స్థానిక చంద్రబాబునాయుడు కాలనీలో ప్రచారం చేశారు. భావనారాయణ మాట్లాడుతూ మతవైషమ్యాలను రెచ్చగొడుతూ నిజమైన సమస్యల పరిష్కారానికి ముందుకు రాకుండా ప్రజలను విభజిస్తోందని ఆరోపించారు. కేంద్రంలోని ప్రభుత్వాన్ని గద్దె దింపాల్సిన ఆవశ్యకతను వివరించారు. స్థానిక నాయకులు ములకా శివసాంబిరెడ్డి, షేక్ హుస్సేన్‌వలి, సీపీఐ నాయకులు పాశం వెంకటేష్, మద్దినేని కిరణ్‌బాబు, చక్రీ, రాజ్యలక్ష్మి, షేక్ ఆశ, పి.చంద్రకళ పాల్గొన్నారు.

జగనన్న పాలనలో రాష్ట్రం సుభిక్షం

- నియోజకవర్గ పరిశీలకుడు బత్తుల బ్రహ్మానందరెడ్డి
- డోకిపర్రు జగనన్నే మా భవిష్యత్ కార్యక్రమం



ప్రజలకు కరపత్రాలు అందజేస్తున్న వైఎస్సార్ సీపీ నియోజకవర్గ పరిశీలకుడు బ్రహ్మానందరెడ్డి

మేడికొండూరు: రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగనన్న పాలనలో రాష్ట్రం సుభిక్షంగా ఉందని, ప్రజలు సంతోషంగా జీవిస్తున్నారని వైఎస్సార్ సీపీ తాడికొండ నియోజకవర్గ పరిశీలకులు బత్తుల బ్రహ్మానందరెడ్డి అన్నారు. మండలంలోని డోకిపర్రులో గురువారం జగనన్నే మా భవిష్యత్ కార్యక్రమం నిర్వహించారు. గ్రామంలో ప్రతి ఇంటికి తిరిగి ప్రభుత్వ సంక్షేమ పథకాలు ఏవిధంగా లబ్ధి చేకూరాయనే అడిగి తెలుసుకున్నారు. ఆయన మాట్లాడుతూ ప్రతి కుటుంబాన్ని ఆర్థికంగా అభివృద్ధి చేసేందుకు రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి పనిచేస్తున్నారని అన్నారు. ప్రతి ఇంటికి ప్రభుత్వ ఫలాలు అందించడమే తమ ప్రభుత్వ లక్ష్యమని తెలిపారు. ప్రజల సంక్షేమం కోసం పాటుపడే వ్యక్తి ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి అని తెలిపారు. గత మూడున్నర ఏళ్లుగా తమ ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలు చిరస్థాయిలో నిలిచిపోతాయని అన్నారు. రానున్న ఎన్నికల్లో ప్రజలందరి ఆశీర్వాదం కావాలని అన్నారు. అధికారంలో ఉన్నప్పుడు ప్రజల సంక్షేమం మరచి అధికారం లేనప్పుడు ప్రజల గురించి మాట్లాడే పార్టీలను నమ్మవద్దని తెలిపారు. రాష్ట్రంలో జరుగుతున్న పరిణామాలను ప్రజలు గమనికస్తున్నారని అన్నారు. ఇంటింటికి తిరిగి కరపత్రాలు పంచారు. కార్యక్రమంలో మండల సచివాలయాల కన్వీనర్ షేక్ అబ్బాస్, ఉడతా శ్రీనివాసరావు, మండల కన్వీనర్ తాళ్లూరి వంశీకృష్ణ, ఎంపీటీసీ సభ్యురాలు నోసిన రామకోటమ్మ, జె.నాగేశ్వరరావు, కోటి, కొండపోగు కోటేశ్వరావు, ముత్యాల బాలస్వామి పాల్గొన్నారు.

వైభవంగా ఆలయ వార్షికోత్సవం

మేడికొండూరు: మండల పరిధిలోని డోకిపర్రు గ్రామంలోని రుక్మిణి, సత్యభామ సమేత వేణుగోపాలస్వామి ఆలయ 15వ వార్షికోత్సవం గురువారం వైభవంగా నిర్వహించారు. భక్తులు పెద్ద సంఖ్యలో హాజరై స్వామి వారిని దర్శించుకున్నారు. స్వామి వారిని వైఎస్సార్ సీపీ తాడికొండ నియోజకవర్గ అదనపు సమన్వయకర్త కత్తెర సురేష్‌కుమార్ దర్శించుకుని పూజలుచేశారు. భక్తులకు తమ చేతుల మీదగా అన్నదానం వడ్డించారు.